ఈనాడు

# అలరించిన చిన్నారులు



హిరణ్యకశిపుడి వధలో నరసింహస్వామి

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: కన్నడ రాజ్యోత్సవాల్లో భాగంగా జైన్ విద్యాసంస్థల చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. బుధవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమాల్లో యక్షగానం, ఏక వ్యక్తి ప్రదర్శనలు, హిరణ్యకశ్యపుని వధ, కంసాలె, డొల్లు కుణిత, కన్నడాంబె ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. వేడుకలను సీనియరు నటుడు రాజేశ్ ప్రారంభించారు. విద్యార్థుల్లో కన్నడ సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్ర గురించి అవగాహన కల్పించేందుకు ఈ తరహా సాంస్కృతిక ప్రదర్శనలను క్రమం తప్పకుండా కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.